నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | ఫిబ్రవరి 22, 2025 | www.navatelangana.com

కోటి మంది మహిళలను..
కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- మహిళలు ఎదిగితే కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది
- జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్‌బంక్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి





నవతెలంగాణ -మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటి సారిగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం జరిగిందని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలోని సింగారం చౌరస్తా వద్ద రూ. 1.30 కోట్ల వ్యాయంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక పెట్రోలు బంకు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తామన్నారు. మహి ళలు తమ కాళ్లపై నిలబడితే వారి కుటుంబంలోని పది మందికి సహకరించే విధంగా ఉంటారని, వచ్చిన ఆదా యాన్ని దుర్వినియోగం చేయకుండా తమ పిల్లల భవిష్య త్‌కు ఖర్చు చేస్తారని తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారా వారి కుటుంబం గౌరవంగా బతకడానికి ఉపయో గపడు తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యం లో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలు తేడా లేకుండా తెలంగాణ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో సహకారము అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలతో వ్యాపారాలు నిర్వహిం చుకునేందుకు బ్యాంకు రుణాలను విరివిగా అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 60 లక్షల మంది మహిళలు చేరినారని, రాబోవు రోజులలో కోటి మంది మహిళలను సంఘాలలో చేర్చే విధంగా మహిళా సంఘం అధ్యక్షులు కృషి చేయాలని కోరారు. ఐకేపీ ద్వారా మహి ళలకు పెట్రోల్ బంక్‌లు, 600 ఆర్టీసీ బస్సుల యజమా ను లుగా తయారు చేయడం జరిగిందన్నారు. దేశంలో మొదటి సారిగా సోలార్ పార్కుల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యుల కు ఒకే డ్రెస్ కోడ్ అమలు చేసే విధంగా వెయ్యి కోట్ల రూపాయలతో నాణ్యమైన రెండు జతల చీరలు అందిం చనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాదులోని శిల్పారామం లో మహిళా సంఘాల సభ్యులు రూపొం దించిన ఉత్పత్తులను కార్పొరేట్ స్థాయిలో మార్కెటింగ్ చేసుకునే విధంగా మూడు ఎకరాల స్థలంలో వెయ్యి కోట్ల రూపా యలతో ఆకర్షణీయమైన మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎక్సైజ్ , టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, స్థానిక శాసనసభ్యులు పర్ణిక రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు వంశీకృష్ణ, శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, పీర్లపల్లి శంకర్, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, సర్ప్ సీఈఓ దివ్య దేవ రాజన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు.





ప్రణాళికతో చదివితే విజయం తథ్యం



నవతెలంగాణ - మహమ్మదాబాద్

విద్యార్థులు ప్రణాళికతో చదివితే విజయం సాధించవచ్చని ఎంఈఓ రాజు నాయక్,ఎస్ఐ శేఖర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చల్లం పాండురంగారావు తో కలిసి ఉచిత లాస్ట్ మినిట్ రివిజన్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.చదువు అనేది కష్టంతో చదవొద్దు ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చు.పరీక్షలు అంటే విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని పరీక్ష స్వభావాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు.విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమ, పాఠశాల జానపద సంగీత ఉపాధ్యాయురాలు శ్యామల,ట్రైనింగ్ ఎస్ఐ రాజశేఖర్, ఏబీటీయూసీ జిల్లా నాయకులు పి సురేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కష్టపడితేనే ఫలితం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - హన్వాడ

కష్టపడితేనే ఫలితం ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు . మహబూబ్‌నగర్ నియోజకవర్గంలలోని హన్వాడ మండలం మునిమోక్షం గొండ్యాల వేపూరు చిన్నదర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో టుడే త్రీ డి అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఉచి తంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల రోజుల పాటు చదువు పైన దృష్టి సారించాలని, ఇంతవరకు జరిగిన పాఠ్యాంశాలను మళ్లీ ఒకసారి రివిజన్ చేసుకొని మీరంతా పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ 30 రోజుల పాటు ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పైన దృష్టి సారించాలని సూచి ంచారు. ఇంటర్మీడియట్ విద్యను ప్రభుత్వ కళాశాలలో చదవాలని అక్కడ కూడా సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నారన్నారు. ఈసందర్భంగా గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కను నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్ర మంలో సీఎంఓ బాలు యాదవ్ , హుడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత , మధుసూదన్ రెడ్డి , డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి , వేముల కృష్ణయ్య , టంకర కృష్ణయ్య యాదవ్ , హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈ మహేందర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటాద్రి , అచ్చన్న , ఆస్పత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘ వేందర్ , నాయకులు నవనీత ,జంగి రెడ్డి , యాదిరెడ్డి , దాసరి రఘు , బొట్టు శీను , వెంకటయ్య, శ్రీను, ఎంపీడీవో యశోదమ్మ వివిధ పాఠ శాలలో ప్రధానో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోటి ప్రపంచంలో నెగ్గాలంటే..
చదువు ఒక్కటే మార్గం

- చల్లం పాండురంగారావు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

శాస్త్ర సాంకేతిక పోటి ప్రపంచానికి సవాలు విసురుతున్న నెగ్గాలంటే నేటి విద్యార్థులకు చదువు ఒక్కటే చక్కటి మార్గమని పీ ఆర్ ఆర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు చల్లం పాండురంగారావు అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అర్బన్ రూరల్ కేజీబీవీ విద్యాలయంలో చదువుతున్న పదవ తరగతి బాలికలకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో లాస్ట్ మినిట్ రివిజన్ బుక్స్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండురంగరావు మాట్లాడుతూ:- నేడు విద్యారంగం అంగట్లో సరుకుగా మారిపోయిందని డబ్బున్న కుబేరులకు మాత్రమే చదువు అనే చందంగా చదు వు ఖరీదైపోయిందని అన్నారు. ఇలాంటి వింత పోకడల సమయంలో ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు కసితో తప్పుకు మార్గాలు ఆలో చించకుండా చదువులకు పదును పెట్టాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్య విధానంలో సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చదువుకు చేయూతని అందించాలని గొప్ప లక్ష్యంతో గత ఐదు సంవత్సరాల క్రితం నల్లగొండలో ప్రారంభమై రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే పరీక్షలకు సంబంధించిన అనేక అంశాలను పొందుపరుస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పుస్తకాలను గత సంవత్సరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ ఏడాది శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క చేతుల మీదుగా ఇతర ప్రభుత్వ అధినేతలతో సమక్షంలో ఆవిష్కరణ చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు మానసిక ధైర్యంతో ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కేజీబీవీ ఎస్ఓ సువర్ణ, అర్బన్ కేజీబీవీ ఎస్ ఓ శంకరమ్మ ఏఐటియుసి జిల్లా నాయకులు పి.సురేష్,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కొండికంటి పద్మావతి, శ్రీను ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ..
మాతృభాషా దినోత్సవ వేడుకలు

- ఘనంగా "మౌన మొగ్గలు" పుస్తకావిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలుగుభాషను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, తెలుగు, ఉర్దూ శాఖలు, పాలమూరు సాహితీ సంయుక్త ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువ కవయిత్రి ఎస్.మౌనిక రచించిన "మౌన మొగ్గలు" పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య వీ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో మన తెలుగుభాష కనుమరుగైపోతున్న దశలో ఉందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. తమ కళాశాల విద్యార్థిని మౌనిక రాసిన మౌన మొగ్గలు బాగున్నాయని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మిగతా విద్యార్థి నులు రచనలు చేయడానికి కృషి చేయాలన్నారు. ముఖ్యఅతిథి, ప్రముఖ న్యాయ వాది, రచయిత బెక్కెం జనార్దన్ మాట్లాడుతూ నేడు మహిళాలోకం చదవ డానికి ప్రధానకారణం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని, ఆమె వారసత్వాన్ని నేటి విద్యార్థినులు కొనసాగించాలన్నారు. ఆంగ్లభాష మోజులో పడి మన తెలుగుభాషను నిర్లక్ష్యం చేయడం వల్ల మన ఉనికిని కోల్పోతున్నామన్నారు.ప్రతి ఒక్కరూ తెలుగు భాషపై మమ కారం పెంచుకోవాలన్నారు. గ్రంథావిష్కర్త, ప్రముఖ కవి, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన మాట్లాడుతూ తెలుగుభాషలో కవిత్వం రాయ డం వలన తెలుగుభాష సంరక్షించుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కవిత్వం రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆత్మీయ అతిథి, "మొగ్గలు" సృష్టికర్త, పాలమూరు సాహితి అధ్యక్షులు డా. భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో పురుడుపోసుకున్న మొగ్గలు ప్రక్రియలో ఇప్పటివరకు నలభైకిపైగా పుస్తకాలు వెలువడ్డాయన్నారు. నేటికీ వివిధ సామా జిక మాధ్యమాలలో విరివిగా మొగ్గల కవిత్వం వస్తుందన్నారు. అనంతరం పాలమూరు యువకవుల వేదిక జిల్లా అధ్యక్షులు బోల యాదయ్య పుస్తక సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు డా.పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డా.శ్రీదేవి, తెలుగు శాఖాధ్యక్షులు డా. నాగులవరం లక్ష్మీనరసింహారావు, ఉర్దూ శాఖాధ్యక్షులు డా. మహమ్మద్ అహ్మద్, తెలుగు శాఖ విభాగం అధ్యాపకులు సునీత, హేమలత, ప్రభాకర్, శ్రీకృష్ణుడు, లింగమయ్య, డా.సయ్యద్ అస్మా తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని లింగంపల్లి శివారులో అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను కానిస్టేబుళ్లు భాస్కర్, శెట్టి నాయక్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టిప్పర్ నెంబర్ (టీఎస్ 06 యుబి 9382) గల వాహనం యజమాని తానం రాజు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ కు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుక సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా రెడ్ బుక్ డే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఫిబ్రవరి 21న మొదటి కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన సందర్భంగా రెడ్ బుక్ డే నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు తెలిపారు. శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో రెడ్ బుక్ డే ను పురస్కరించుకొని రాజకీయ సమీక్ష నివేదిక , సీపీఐ(ఎం) 24వ మహాసభల ముసాయిదా తీర్మానా లపై , అధ్యయనం పుస్తక పఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా రెడ్ బుక్స్ డే ను అంతర్జాతీయ వామపక్ష ప్రచురణ సంస్థలు నిర్వహిస్తున్నాయని, 1848లో ఫిబ్రవరి 21న మొదటిసారి కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకొని 2020 ఫిబ్రవరి 21 నుంచి రెడ్ బుక్స్ డే కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రపంచం నేడు సోషలిజం వైపు పయనిస్తుందని, మేధావులు ఆర్థికవేత్తలు అభ్యుదయవాదులు కోరుకుంటున్నారని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ సోవియట్ యూనియన్ కూలిపోయాక కమ్యూనిజం పాతాళానికి తొక్కబడిందని, అధిక తిరిగి లేవదని, అమెరికా గర్వంగా ప్రకటించిందని, ప్రపంచీకరణను మనలాంటి దేశాలపై రుద్దిందని. మన తలుపులు బార్ల తెరిపించి పెట్టుబడులతో వచ్చి మన ప్రభుత్వ రంగాన్ని ప్రకృతి వనరులను సామ్రాజ్యవాదం దోచుకుంటుందని అన్నారు.సంపద ఎక్కువై సంక్షోభంలో పడ్డ దేశాలు తీవ్రమైన ఆర్థిక అసమా నతలు, పెట్టుబడిదారి వ్యవస్థ సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. 176 సంవత్సరాల క్రితమే కమ్యూనిస్టు ప్రణాళికలో మార్క్స్ ఎంగేల్సులు చెప్పారని అన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పెంచే ఉత్పత్తిని కొనే శక్తి ప్రజలకు నేడు సన్నగిల్లిందని , నేడు అదే ప్రపంచంలో జరుగుతుందని తాజాగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2024 25 ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని తెలిపిందన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షత వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన రెడ్ బుక్స్ డే అధ్యయనం సాయంకాలం ఐదున్నర గంటల వరకు కొనసాగిందని పేర్కొన్నారు. పెట్టుబడిదారి విధానానికి ప్రత్యామ్నాయ సోషలి జమేనని, పెట్టుబడిదారి విధానంలో సంక్షోభాలు రోజురోజుకు తీవ్రంగా ముదురు తున్నాయని, దానికి ప్రత్యామ్నాయంగా చైనా ఆర్థిక అభివృద్ధి 7.8 శాతానికి చేరి ందని చైనా ,క్యూబా, వియత్నాం, ఉత్తరకొరియా, శ్రీలంక ,లావోస్ ఉత్తరకొరియా తదితర దేశాల్లో కమ్యూనిజం సోషలిజం శిరవేగంగా ప్రజల సమస్యల పరిష్కా రానికి సోషలిజమే ప్రత్యామ్నాయంగా ముందుకెళుతుందన్నారు.యువతీ, యువ కులు అభ్యుదయ మేధావులు అందరూ పుస్తక అధ్యయనం చేయాలని యువ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆర్ రామ్ రెడ్డి, కడియాల మో హన్, బీ చంద్రకాంత్, వీ. పద్మ, రాజ్ కుమార్, వేణుగోపాల్, విష్ణు, సురేష్ ,కార్తీక్ ,ప్రవీ ణ్,మాణిక్యం రాజు, జనార్ధన్, ఖాజా మైనోద్దీన్, ఖయ్యూం పాల్గొన్నారు.

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవనంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పీ. జగన్ అధ్యక్షతన సీపీఐ(ఎం) రెడ్ బుక్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు పాల్గొని మాట్లాడుతూ 1848 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ సృష్టికర్త.. కారల్ మార్క్స్ - ఎంగిల్స్ భవిష్యత్ కాలంలో కార్మికులు కష్టజీవులు వ్యవసాయ కూలీలు పేదలు భూస్వాములకు వ్యతిరేకంగా పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఆర్థిక సరళీకరణ విధానాలు బద్దలు కొట్టి సోషలిజం స్థాపించడం తథ్యం అని కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను రచించారన్నారు. ఏప్రిల్ 2025 లో జరగనున్న సీపీఐ(ఎం) అఖిలభారత మహాసభల రాజకీయ ముసాయిదా పత్రాన్ని రాజకీయ తీర్మానాలపై విశ్లేషణ చేస్తూ ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు, నిరుద్యోగులు,వ్యవసాయ కూలీలు, రైతులు మహిళలు ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసే సమయం ఆసన్న మైందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలంటూ ఆయా వర్గాల కార్మికులకు, నిరుద్యోగులకు మహిళలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పీ. జగన్ , టి సత్తయ్య , యాదయ్య , సాయిలు , శ్యాంసుందర్ , కరుణాకర్ , చిరంజీవి, ప్రసాద్, ఆనంద్ , మధు, రఘు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - బాలానగర్

మండల కేంద్రంలో శుక్రవారం సామూహిక అధ్యయన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దీప్లా నాయక్ మాట్లాడుతూ పెద ప్రజలకు కష్టాలు వస్తే వారికి అండగా నిలిచేది కమ్యూనిస్టు పార్టీ లేనని, బూర్జువా పార్టీలు ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకు వస్తారని, తర్వాత వారిని మార్చిపోతారని, నిరంతరం పెద ప్రజలు, కార్మికులు, కష్టజీవులు, రైతుల పక్షాల నిలబడి పని చేసేది కమ్యూనిస్టు లేనని అన్నారు. రాబోయే కాలం ఎర్ర జండాలదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు భీమ్ల నాయక్, చెన్నయ్, వీరేశం, బుచ్చయ్య, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్ విధానానంతో.. ఉద్యోగుల ఆర్థిక భద్రతకు ముప్పు

- బీసీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి

మహబూబ్ నగర్ : యూపీఎస్ విధానంతో ఉద్యోగుల ఆర్థిక భద్రతకు ముప్పు వాటిల్లుతుందని సీపీఎస్ యూని యన్ జిల్లా అధ్యక్షులు సన్నాతన బాలస్వామి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్‌లోని అన్ని శాఖలలో లలో యూ పీఎస్ పై యుద్ధభేరి పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్య క్షులు సనాతన బాలస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మార్చ్2న ఉద్యోగ ఉపాధ్యాయులతో హైదరాబాదులో యూపీఎస్‌పై యుద్ధభేరి ధర్నా చౌక్ కేంద్రంగా నిరసన, భారీ బహిరంగసభ ఉంటుందని తెలిపారు. ఈ ఏకీ కృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి, కార్పొరేట్ల కడు పు నింపడానికి వచ్చిందే తప్పా ఉద్యోగి కుటుం బానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదన్నారు. దీనిని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమ యం ఆసన్నమైం దన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బి స్టేట్‌ఐటీ సెల్ ఇన్చార్జి గద్దం వెంకటేష్, జిల్లా కోశాధికారి రాఘ వేంద్ర, అసోసియేట్ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, జిల్లా బాధ్యులు కృష్ణ కుమార్‌గౌడ్,కర్నాయ, జ్ఞానేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, రాకేష్ పాల్గొన్నారు.



ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీ..
గుర్తింపును రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - జడ్చర్ల

ఎన్ఎంఐఎంఎస్ యూని వర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని, యూనివర్సిటీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పోలేపల్లి సెజ్‌లో ఉన్న ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీ పై క్రిమినల్ కేసు నమోదు చేసి యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ 1000 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. రెండు రోజుల క్రితం యూనివర్సిటీ యాజమాన్యం నిర్వాహకం వల్ల రాత్రి భోజనం, పాడైన గుడ్డుతో ఫుడ్ పాయిజన్ జరిగిందనీ అన్నారు. దాదాపు 30 విద్యార్థు లకు పైగా అస్వస్థకు గురయ్యారన్నారు. దీన్ని యూని వర్సిటీ యాజమాన్యం కపిపుచ్చే ప్రయత్నం చేసి లోపలనే ట్రీట్మెంట్ చేసి విద్యార్థులను ఇంకాస్త ఆ ఫుడ్ పాయి జన్ ఎక్కువ కావడంతో ఎస్వీఎస్ ఆస్పత్రి లో చేర్పించారని అన్నారు.ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులను పరా మర్శించి నట్లు తెలిపారు. విద్యార్థులు చికిత్స పొందుతున్న ఆస్పత్రి వద్దకు యాజమాన్యం రాకుండా కేవలం నాన్‌టీచింగ్ స్టాప్‌నే విద్యార్థుల దగ్గర ఉంచారని, యూని వర్సిటీ లోకి ఎవరిని వెళ్లకుండా ఇలాంటి సంఘటనలు లోపల కపిపుచ్చే ప్ర యత్నం చేస్తున్న ముంబై యూనివర్సిటీ బ్రాంచ్ అయినా ఎన్ఎంఐఎంఎస్ గుర్తింపును రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కలెక్టర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ ఉపాధ్యక్షుడు నందు, శ్రీనాథ్, నాయకులు బన్నీ, శ్రీకాంత్, సాయి , సురేష్ ,నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్టీ మోర్చా..
రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ - బాలానగర్/రాజాపూర్

సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ రాష్ట్ర బీజేపీ ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. శుక్రవారం రాష్ట్ర బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ ఆదేశాల మేరకు.. నేనావత్ రవి నాయక్ రాష్ట్ర బీజేపీ మోర్చా ఎస్టీ ఉపాధ్యక్షుడుగా శ్రీనివాస్‌నాయక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.... తనపై నమ్మ కం ఉంచి బిజెపి మోర్చా ఎస్టీ ఉపాధ్యక్షుడిగా నియమించిన కళ్యాణ్ నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు.

అడవి జంతువుల దాడిలో లేకదూడ మృతి



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని ఎన్మనగండ్ల గ్రామా నికి చెందిన పాడి రైతు కోస్గి శ్రీనివా సులుకు చెందిన లేగదూడపై అడవి జంతువులు దాడి చేసి చంపుకు తున్నా యని రైతు తెలిపారు. తన జీవనం పాడి పశువుల పైనే పాలు దందాతో కొనసా గుతుందని ఇలా పశువులను పీకుతున్న విషయంపై సంబం ధించిన అధికారులు దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టి తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.

ఇప్పటూరులో టీబీ నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ - నవాబ్‌పేట

జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి,వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ ,టీ బీ నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ఆదేశానుసారంగా నవాబ్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సీ ఎఫ్ ఎక్స్రే శిబిరంను మండలంలోని ఇప్పటూర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 72మందికి పరీక్షించి అందులో 43 మందికి కంటి పరీక్షలు నాట్ పరీక్ష 16 చేశామని సిబ్బంది శ్రీనివాస్, బాల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జయశీల శరభలింగం , రాజు , భాస్కర్ , వసుంధర, కృష్ణ ,స్వాతి స్నేహిత , ఆశా కార్యకర్తలు యాదమ్మ , జోష్ణ, లత పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
వనపర్తి
శనివారం | ఫిబ్రవరి 22, 2025 | www.navatelangana.com

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

గ్రామ పంచాయతీ వేతన బకాయిలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మర్రికుంట పాల కేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికులకు 3 నెలల నుంచి 6 నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వేతనాలు సకాలంలో రానందువల్ల వారి జీవితాలను అప్పుచేసి గడుపుతున్నారని, నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉంటే వారు ఎలా జీవించాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలె ప్రతినెల 1వ తేదీన కార్మికుల వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. మన జిల్లాలో కార్మికులకు సబ్బులు, నూనెలు గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని, బ్లౌజులు, బూట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్.రమేష్, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మధు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు పుష్ప, హనీఫ్, అక్తార్ పాషా, దాసు, శ్రీను, నారాయణ, కాశయ్య, వెంకటేష్, భాస్కర్, అజిత్, చెన్నమ్మ, రామచంద్రయ్య, పెంటయ్య, సుగ్రీవుడు, ఖాదర్, మధు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉమా మహేశ్వరంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 21ఏళ్లుగా శివమాలధారణ చేసి పాదయాత్ర చేసే స్వాములకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం మహిమాన్వితమైనదని, ఆలయంలోని శివయ్యను అభిషేకిస్తే అనుకున్న కోరికలు నెరవేరుతాయని ఆది నుంచి ప్రతీతీ ఉందన్నారు. శివరాత్రి ముందు ఈ క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుందని, ఇక్కడ గత 21ఏళ్లుగా వచ్చిపోయే శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏ.యాదయ్య



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలగా జెడ్పీ సీఈవో ఏ.యాదయ్య అదనపు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నారాయణపేట జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో జడ్పీ సీఈవో యాదయ్యకు వనపర్తి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలను అప్పగిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కలెక్టర్‌గా యాదయ్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

నిందితుడికి రిమాండ్



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పురపాలక పరిధిలోని చెలిమిళ్లకు చెందిన ఒక వివాహిత మహిళపై బలాత్కారం కేసులో పెబ్బేరు పట్టణానికి చెందిన ఎరుకలి రాముడుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. మహిళను బలవంతంగా చెలిమిల్ల రామాలయం వెనుక వైపుకు తీసుకువెళ్లిన కేసులో ఎరుకలి రాముడుకు వనపర్తి జేఎఫ్‌సీఎం కోర్టు 14 రోజుల రిమాండ్ విధించగా శుక్రవారం మహబూబ్‌నగర్ సబ్ జైల్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు ప్యాడ్లు వితరణ



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల్ల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నాగర్‌కర్నూల్ నివాసి క్లాస్‌మెంట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు వారి తల్లి రామచంద్రమ్మ కల్వరాల పాఠశాలలో చదివినందున వారి జ్ఞాపకార్థంగా ప్యాడ్లు విద్యార్థులకు వితరణ చేశారు. వితరణ చేసిన శ్రీనివాసులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజావర్ధన చారి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వరప్రసాద్, ఆర్ఎంపీ డాక్టర్ సుబ్రహ్మణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు కళావతమ్మ, జితేందర్, మధుసూదన్, బక్కన్న తదితరులు పాల్గొన్నారు

సీఎం సభకు బయలుదేరిన నాయకులు



నవతెలంగాణ-ఆత్మకూరు

నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహాసభకు ఆత్మకూరు పట్టణం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక వాహనంతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న రేవంత్ రెడ్డి అనే ఆశీర్వదించుటకు వెళుతున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరమేష్, శ్రీనివాసులు, రహమతుల్లా, తులసిరాజు, నాగేష్, మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వ శిక్ష అభియాన్ నిధులు ఖర్చు చేసి నివేదికలు ఇవ్వాలి : కలెక్టర్



నవతెలంగాణ-వనపర్తి రూరల్

కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాకు మంజూరు అయిన పీఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ కింద మంజూరు అయిన నిధులను 100శాతం ఖర్చు చేసి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులతో కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ కింద ప్రతి సంవత్సరం పాఠశాలలో మౌలిక వసతులు, క్షేత్రస్థాయి పరిశీలన కొరకు విడుదలైన నిధులు ఖర్చు చేసి బ్యూటీలైజేషన్ సర్టిఫికెట్ పంపాలని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తూ గ్రీన్ స్కూల్, ఆత్మరక్షణ, క్షేత్రస్థాయి పరిశీలన, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్, సైన్సు బడ్జెట్ వినియోగంపై సమీక్షించారు. నిధులు ఖర్చు చేసి నివేదిక ఇవ్వాలని, ఆపార్ సైతం త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓలను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, మండల విద్యాధికారులు, పీఎం శ్రీ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

విద్యార్థులు చక్కగా చదివి, అత్యుత్తమ ఫలితాలు సాధించి తాము చదివిన పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం యొక్క నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చదువుకోడానికి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, విద్యార్థులు వాటినే సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. గురువారం నిర్వహించినటువంటి





వార్షికోత్సవానికి సంబంధించిన వివరాలను ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను గణితంలో కొన్ని ప్రశ్నలను అడిగి వారి నుంచి సమాధానాలను రాబట్టారు. సరైన విధంగా గణిత సమస్యలను పరిష్కరించిన విద్యార్థులకు చాక్లెట్లను అందజేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటగది నిర్మాణానికి సంబంధించి ఈ డబ్ల్యూ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన మాట్లాడారు. పాఠశాలలో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయడానికి అంచనాల నివేదికను సమర్పించాలని ఆయన ఆదేశించారు.

భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్..

భవిత కేంద్రంలోని బాలికలకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటివి వాటిలో చక్కగా శిక్షణ అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. కేడీఆర్ నగర్‌లోని మండల విద్యాధికారి కార్యాలయంలో భవిత కేంద్రంలో ఆయన పరిశీలించారు. భవిత సెంటర్‌లో ఉన్న చిన్నారులతో ఆయన ఆప్యాయంగా మాట్లాడారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూలుకు పంపడానికి అన్ని రకాలుగా అవసరమైన విధంగా శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల బాలికలకు ఫిజియోథెరపీ, స్పీచ్ తెరపి వంటివి వాటిలో శిక్షణ అందించి ఇతర పిల్లలతో సమానంగా విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని భవిత కేంద్రాలకు స్పీచ్ తెరపికి సంబంధించిన పరికరాలు అందిస్తానని చెప్పారు. ఫిజియోథెరపీకి సంబంధించిన వైద్య శాఖ నుంచి తెరపిస్టును పిలిపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు యుగంధర్, శేఖర్, బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, భవిత కేంద్రం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మంత్రి తుమ్మల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర మంత్రి కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేయనున్నారని, ఈ నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వచ్చే ఏ ఒక్కరికి కూడా ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ స్థలంలో జిల్లా ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న ముగ్గురు మోడల్ రైతులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ఆహారాన్ని అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఘనంగా రెడ్ బుక్ డే



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో రెడ్ బుక్ డే సందర్భంగా స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి సీపీఐ(ఎం) సెంట్రల్ కమిటీ ఇచ్చిన రాజకీయ తీర్మానం ముసాయిదాను కార్యకర్తలకు చదివి వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు నిరంజన్, వెంకటయ్య, శేఖర్ రెడ్డి, రంగస్వామి గౌడ్, చంద్రయ్య, రాముడు, భాస్కర్, ఎల్లస్వామి, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

రేమద్దులలో రెడ్ బుక్ డే..

పానగల్ : మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో రెడ్ బుక్ డే సందర్భంగా స్టడీ సర్కిల్ నిర్వహించారు ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు భాస్కర్ సీపీఐ(ఎం) సెంట్రల్ కమిటీ ఇచ్చిన రాజకీయ తీర్మానం ముసాయిదాను కార్యకర్తలకు చదివి వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గుంటి వెంకటయ్య, భగత్, చంద్రశేఖర్, పార్టీ సభ్యులు కే.వెంకటయ్య, చిన్న నిరంజన్, ఆర్.వెంకటయ్య, బాల్‌రెడ్డి, రాముడు, తిరుపతి, నరసింహ, బుడ్డయ్య, బీరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఈశ్వరయ్య ఆశయ సాధనకై కృషి చేయాలి'

నవతెలంగాణ-వీపనగండ్ల

ఈశ్వరయ్య ఆశయ సాధన కృషి చేయాలని మండల నాయకులు ఆశన్న, నక్క ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో ఈశ్వరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీపనగండ్ల గ్రామంలో ప్రజా సమస్యలపై ఈశ్వరయ్య ఆందోళన పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సి హెచ్.వెంకటయ్య, వెంకటేష్ గౌడ్, వెంకన్న గౌడ్, రామకృష్ణ, నవీన్, తిరుపతయ్య, శ్రీను పాల్గొన్నారు.

మహిళలకు మొదటి ప్రాధాన్యత

• మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు బక్షి హనుమాన్ రావు



నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు బక్షి హనుమాన్ రావు అన్నారు. మదనాపురం మండలానికి బదిలీపై వచ్చిన మహిళా సమాఖ్య ఏపీఎం తిరుపతి రెడ్డిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హనుమాన్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందించే ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చొరవ చూపాలని ఏపీఎం తిరుపతిరెడ్డికి తెలిపారు. ఎలాంటి సహకారం కావాలన్నా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి నుంచి అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండన్న, నాయకులు మారుతి, ఈశ్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలి

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఉద్యానవన కళాశాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం ముచెర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులతో శుక్రవారం ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో మాట్లాడి ఉద్యాన కళాశాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయాలని సూచించారు.

ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని సందర్శించిన ఎమ్మెల్యే..

పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా





ఆయన రగ్గులను తయారు చేస్తున్న చేనేత కార్మికులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ ఈ పారిశ్రామిక సహకార సంఘంలో తయారైన రగ్గులకు తుది మెరుగులు ఇక్కడ ఇవ్వలేకపోతున్నామని దాని కోసం హర్యానా వెళ్లవలసి వస్తుందని సంఘం చైర్మన్ వెంకటేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ఫినిషింగ్ యూనిట్ ఏర్పాటు కోసం నివేదికలు తయారు చేయాలని యూనిట్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి యూనిట్ కోసం ప్రయత్నం చేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కళాశాల అసోసియేట్ డిన్ సైదయ్య, అధ్యాపకులు, జడల శంకర స్వామి, జె.శ్రీనివాసులు, షహనాజ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలున్నారు.

నీటి ట్యాంక్ నిర్మాణ స్థలం మార్చాలని వినతి



నవతెలంగాణ-ఆత్మకూరు

కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకుగాను అమృత్ 2.0 కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా అమరచింతకు రెండు ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదించారు. అందులో ఒకటి అమరచింత పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్‌లో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పట్టణ కమిటీ మున్సిపల్ కమిషనర్ రవిబాబుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో కాకుండా ట్యాంక్ నిర్మాణాన్ని ఇతర స్థలానికి తరలించాలని, భవిష్యత్తులో విద్యార్థుల అవసరాల దృష్ట్యా స్థలాన్ని విద్యార్థుల యొక్క సాంస్కృతిక, సాంకేతిక తరగతుల నిర్మాణానికి, గ్రంథాలయ అభివృద్ధికి, ఆట స్థలానికి ఇబ్బందిగా మారుతుందన్నా రు. వివిధ రకాల అవసరాలకు వాడుకునేందుకు ఈ ట్యాంక్ నిర్మాణం ఆటంకంగా మారుతుందని, ఆ స్థలాన్ని విద్యార్థుల అవసరాలకు తప్ప ఇతర నిర్మాణాలు చేపట్టకూడదన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి ఏ.భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎండి.కుతుబ్, రవీందర్, శ్యాం సుందర్, రామచందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న మంత్రి తుమ్మల

• మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.9 కోట్ల అభివృద్ధి పనులకు శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపనలు చేయనున్నట్లు మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదుని చెప్పారు. శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు గౌడ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.5.5 కోట్ల నిధులతో 5వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోడౌన్‌కు శంకుస్థాపన చేస్తారని, గత ఏడాది అగ్ని ప్రమాదానికి గురైన 5వేల



మెట్రిక్ టన్నుల గోడౌన్ పునరుద్ధరణకు రూ.3 కోట్ల నిధులతో శంకుస్థాపన చేస్తారని, వాటితోపాటు మార్కెట్ కమిటీ కార్యాలయం అదనపు నిర్మాణం కొరకు 44 లక్షల పనులకు మంత్రి శంకుస్థాపన చేస్తారని వారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల సంక్షేమానికి కృషి చేస్తూనే ఉందన్నారు. పూర్తిగా రైతు పక్షపాత ప్రభుత్వంగా పరిపాలన సాగిస్తున్నారని వారన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అభివృద్ధి పనుల శంకుస్థాపనల్లో పాల్గొననున్నారని వారు వెల్లడించారు. మండలంలోని రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, నాయకులు గంధం రాజశేఖర్, సురేందర్ గౌడు, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, సత్యం, శివకుమార్, రాములు ఉన్నారు.

అమ్మ పాలవంటిది మాతృభాష

• సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు వలుస శంకర్ గౌడ్

నవతెలంగాణ-పెబ్బేరు

అమ్మ పాలవంటిది మాతృ భాష అని, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు వలుస శంకర్ గౌడ్ అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ భాషలు ఎన్నైనా నేర్చుకోవచ్చు, కానీ ఎవరి మాతృ భాషను వారు మరచిపోకూడదని, అది అమ్మ పాలతో సమానమని వివరించారు. పరాయి భాషా వ్యామోహంతో మాతృ భాషలోని పదాల వాడుక తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మాతృ భాషలో అర్థం చేసుకున్నంత సులభంగా ఇతర భాషలలో చేసుకోలేరని శంకర్



గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషకు తమవంతుగా సేవలందిస్తున్న సీనియర్ సాహితీ వేత్తలు కందూరు నారాయణ రెడ్డి, సందాపురం బుచ్చయ్యలతో పాటు పాఠశాల భాషోపాధ్యాయులు శ్రీధర్, ఇందిరలను శాలువా, పూలమాల, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ, ఆంజనేయులు, శివాని, అనూష విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో..

పెబ్బేర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృభాష పరిరక్షణ అనే అంశం



మీద వ్యాసరచన పోటీలను, మాతృభాష ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశం మీద ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ గ్లోబలైజేషన్ నేపథ్యంలో మాతృ భాషలెన్నో కనుమరుగవుతున్నాయని వాటికి పునరుజ్జీవం పోయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాతృభాషలో ఏ విద్యార్థి అయితే రాణిస్తాడో మిగతా భాషల్లో ప్రావీణ్యాన్ని సంపాదిస్తారని పేర్కొన్నారు. తెలుగు ఉపన్యాసకులు విజయలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని కొనియాడారు. తెలుగు అధ్యాపకులు సుమిత్ర మాతృభాష ఆవశ్యకతను వివరించారు. అధ్యాపకులు అంజనీదేవి, మంగమ్మ, హేమలత, సాహిత్యలు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | ఫిబ్రవరి 22, 2025 | www.navatelangana.com

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌కు రూ.1కోటి 55లక్షల ఆదాయం



నవతెలంగాణ-అచ్చంపేట
నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో రైతులు సాగు చేసిన పత్తి పంటలు ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు చేశారు. పత్తి కొనుగోలు వ్యవహారంలో 1 శాతం ఫీజు మార్కెట్ యార్డ్‌కు చెల్లించవలసి ఉంటుంది. దీంతో ఈ ఏడాది పత్తి కొనుగోలు వల్ల 1శాతం రూపంలో ఒక కోటి 55 లక్షల 34వేల 554 రూపాయలు ఆదాయం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి నరసింహులు వెల్లడించారు. అచ్చంపేట మార్కెట్ యార్డ్ పరిధిలో 3 జిన్నింగ్ పత్తి మిల్లులు ద్వారా 7741 మంది రైతుల నుంచి 2 లక్షల 11వేల 834 క్వింటాల్ పత్తిని కొనుగోలు చేశారు. దీని ద్వారా 1శాతం మార్కెట్ ఫీజు ఆధారంగా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌కు భారీ ఆదాయం సమకూరుంది.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-వెల్దండ
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు పార్టీలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తిచేసుకుని వెళ్తున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు కళాశాలలో చదివిన రెండేళ్ల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరేందుకు కృషి చేయాలని పలువురు విద్యార్థులకు సూచించారు. వీడ్కోలు సమావేశం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

రైతులకు స్పింక్లర్ పైపులు అందజేత



నవతెలంగాణ-వెల్దండ
మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన కృష్ణయ్య, లక్ష్మయ్య, జంగయ్యల పేరిట మంజూరైన ప్రభుత్వ సబ్సిడీ స్పింక్లర్ పైపులను డీలర్‌తో కలిసి గ్రామ నాయకులు పడకండి వెంకటేష్, గుత్తి చంద్రశేఖర్, డీలర్ శ్రీధర్ రెడ్డిలు శుక్రవారం రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన రైతులకు పైపులు అందజేయడం జరుగుతుందన్నారు. సబ్సిడీ పైపుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు స్పింక్లర్ పైపులు అందజేస్తామన్నారు.

రంజాన్ మాసంలో ప్రభుత్వపరంగా ఏర్పాట్లు చేయాలి

- కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-బిజినేపల్లి
ముస్లింల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రభుత్వపరంగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారికి శుక్రవారం వినతిపత్రం అందించారు. జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, 20 మండలాలలోని మస్జిద్‌లు, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులతో పాటు నీటి వసతి, విద్యుత్, పెయింటింగ్ ఇతర మరమ్మత్తుల కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి వసతి, శానిటేషన్ పనులు చేపట్టాలని, మస్జిద్లు, ఈద్గాలు, కబ్రస్తాన్‌ల వద్ద పారిశుద్ధ్య పనులతో పాటు పెయింటింగ్ తదితర పనులు చేపట్టాలని కోరారు. అదేవిధంగా షబ్ ఏ ఖదర్ సందర్భంగా ఆరోజు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని ఆరోజు రంజాన్ మాసంలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జారీ చేసిన విధంగా జిల్లాలో కూడా రాత్రి వేళల్లో హోటళ్ళు ఇతర వ్యాపారాలను కొనసాగించే విధంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీలలోని వార్డులలో ముస్లిం జనాభా ఉన్న వీధులలో పారిశుధ్యం ఇతర ఏర్పాట్లను చేపట్టాలని కోరారు. ఈ విధంగా ఇతర పట్టణాలు మండల కేంద్రాలు గ్రామాలలో సైతం రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేయాలని కోరారు. నీటి సరఫరాకు ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు హబీబ్ ఉర్ రహ్మాన్, ఉపాధ్యక్షులు ఖలీల్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్, మహమ్మద్ హబీబ్ ఖాన్, నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్, మైనార్టీ నాయకులు ఖాదర్, ఇంతియాజ్, మహమ్మద్ జాకీర్ ఖాన్, ఖాజా బాబా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత మృతి : కేసు నమోదు

నవతెలంగాణ - తెలకపల్లి
ఉరేసుకొని వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండలం పరిధి లోని ఆలేరు గ్రామానికి చెందిన బాషమోని యాదగిరికి 4ఏళ్ల క్రితం నాగర్‌కర్నూల్ మండలం పెద్దముద్దునూరు గ్రామానికి చెందిన పిట్టల శివలీలతో వివాహం జరిగినదని వారికి ఒక్క కుమారుడు, ఇద్దరు కుమార్తెలు(కవలలు) ఉన్నారని, గత కొంత కాలంగా యాదగిరి వేరే స్త్రీతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నందున భార్యాభర్తలకి కొంత కాలంగా గొడవలు జరుగుతున్నయని ఎస్సై తెలిపారు. ఈ ఘర్షణలో భాగంగా మనస్థాపానికి గురైన శివలీల గురువారం రాత్రి ఆలేరు గ్రామంలోని తమ ఇంటిలో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కి ఉరేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. శుక్రవారం శివలీల తండ్రి పిట్టల యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో ఆశా కార్యకర్త మృతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని కొత్త యాపట్ల గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న బీబీమా గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. గుండెపోటుతో మరణించిన ఆశా కార్యకర్త బీబీమాను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : ఆర్డీఓ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



తహసీల్దార్ కార్యాలయానికి రైతుల నుంచి కానీ, విద్యార్థుల నుంచి కానీ వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అలాగే పెండింగ్‌లో ఉండే దరఖాస్తులను కూడా సరిత గతిన పరిష్కరించి ప్రజకు అందుబాటులో ఉండాలని కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ భూక్య అధికారులను హెచ్చరించారు. శుక్రవారం కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ భుక్యా ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ధరణి పురోగతిని, రైతుల భూ సమస్యల, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, విద్యార్థుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు పెండింగ్‌లో ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇచ్చే దరఖాస్తులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మెమొలు ఇస్తామని, దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు వ్యవహరించాలని, సమయపాలన పాటించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జే.కే.మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం చేయకుంటే..

సీఎం ఇంటిని ముట్టడిస్తాం

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్

నవతెలంగాణ-తెలకపల్లి
జాతీయ రోడ్డు నిర్మాణంలో ఇండ్లు పోగొట్టుకున్న బాధితులకు న్యాయం చేయకుంటే ఈనెల 24న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం కోసం నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో బలవంతంగా ఇండ్లను కూల్చిన రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు పరిహారం అరకొర





ఇచ్చి బలవంతంగా ఇళ్ళను కూల్చి వేయడం దారుణమన్నారు. బాధితులు నష్టపరిహారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గత 12 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఈయడమే తప్ప బాధితులకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 24న ఛలో కొండారెడ్డిపల్లి ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు విజయ్ గౌడ్, మండల నాయకులు నందిపేట భాస్కర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : చారకొండలో జాతీయ రహదారి బైపాస్ బాధితులకు సమస్య పరిష్కరించాలని, లేదంటే ఛలో కొండారెడ్డిపల్లి ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడిస్తామని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ హెచ్చరించారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, ఏం.తిమ్మస్వామి, గోవిందమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



తాడూర్ : చారకొండలో జాతీయ రహదారి బైపాస్ బాధితులకు సమస్య పరిష్కరించాలని, లేదంటే ఛలో కొండారెడ్డిపల్లి ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడిస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న హెచ్చరించారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కాశన్న బాలరాజ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు కాదు.. చిచ్చర పిడుగులు..

- వీరి తెలివి తేటలకు శభాష్ అనాల్సిందే

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
వరదలు వచ్చి కొట్టుకుపోయే సమయంలో వరద బాధితులను ప్రాణాలతో రక్షించడం కొరకు తమ తెలివితేటలతో పడవను తయారుచేసి పలువురు ప్రశంసలు అందుకున్నారు. అంతేకాకుండా వారు తయారుచేసిన ఈ ప్రాజెక్ట్ పడవ జాతీయస్థాయికి ఎంపికయ్యింది. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామంలోని గాదరి సుజాత జగదీషుల కుమారులైన గాదరి సాయి చరణ్, కాదరి ప్రవీణ్‌లు జడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్నారు. ఇంటిలో ఉన్న సామాగ్రితో వీరు ఒక పడవను తయారు చేశారు. వీరి తెలివితేటలు గమనించిన టీచర్ శైలజ వీరికి గైడుగా పలు సూచనలు చేసి ఈ పడవను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేశారు. వీరి తెలివి తేటలు గ్రహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేఖ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, లీటరసీ వారు నిర్వహించిన ఆన్‌లైన్ పోటీలలో ఈనో కాస్ట్ లైఫ్ సేవ్ బోర్డ్ అంశాన్ని పంపించి నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ ఆన్‌లైన్ పోటీలలో దేశవ్యాప్తంగా 1 లక్ష 48 వేల ప్రాజెక్టులు పాల్గొన్నాయని, వాటిలో ఒక వెయ్యి 500 ప్రాజెక్ట్ దానిలో నాగర్





కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ జాతీయస్థాయిలో ఎంపిక కావడం తమకు గర్వంగా ఉందని ఆమె అన్నారు. ఈ ప్రాజెక్టు తదుపరి అభివృద్ధి కోసం యూనివర్సిటీ పంజాబ్ వారు ప్రాజెక్టుకు కావాల్సిన నిధులను చేకూర్చుతున్నట్లు ఆమె తెలిపారు. ఇంతటి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చిన గాదరి సాయి చరణ్, గాదరి ప్రవీణ్‌లను, వారి తల్లిదండ్రులు సుజాత, జగదీష్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సామాజిక సంఘ సేవకులు రచయిత గాదరి చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, గైడ్ టీచర్ శైలజను వారు అభినందించారు.

వీడ్కోలు పార్టీలో విద్యార్థుల ఘర్షణ



నవతెలంగాణ-వెల్దండ
దేవాలయంతో సమానమైన కళాశాలలో విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలు వింటూ విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు నేడు చెడు వ్యసనాలకు అలవాటు పడి కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు మద్యం మత్తులో కళాశాల ఆవరణంలోనే బీరు సీసాలతో కోసుకున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి సంవత్సరం మాదిగానే కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేశారు. ఒకవైపు వీడ్కోలు సమావేశంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండగానే మరోవైపు కళాశాల ఆవరణలో కొంతమంది విద్యార్థులు మద్యం మత్తులో మాటా మాటా పెరిగి చివరికి బీరు సీసాలు ధ్వంసం చేసి పొడుచుకునే స్థాయికి చేరింది. తోటి విద్యార్థులు వారిని సముదాయించి ఘర్షణలో గాయపడిన వెల్దండ మండల గ్రామానికి చెందిన ఓ విద్యార్థి చేతికి గాయం కాగా వెల్దండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించారు. గతంలో ఎన్నడు లేని విధంగా కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన తీరులో చాలా మార్పులు వచ్చాయని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా కళాశాలలో పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కళాశాలలో జరిగిన ఘర్షణపై కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావును వివరణ కోరగా విద్యార్థులు గొడవ పడినట్లు మా దృష్టికి రాలేదని విద్యార్థులను అడిగి తెలుసుకుంటనని తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెల్దండ పోలీసులు కళాశాలకు వెళ్లి విద్యార్థులకు కూడా ఆరా తీశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం చూసుకోవాలని, విద్యార్థులు సైతం క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

యూరియా నిల్వ

నవతెలంగాణ-బిజినేపల్లి
మండలంలోని రైతులకు అవసరమున్న రైతులకు యూరియా బిజినపల్లిలో 179 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయి. ఆగ్రో రైతు సేవా కేంద్రాలలో 73 టన్నుల యూరియా, ప్రవేట్ డీలర్ల దగ్గర 77 టన్నుల యూరియా, సొసైటీ దగ్గర 29 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి తెలిపారు. యూరియా కోసం రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పైన తెలియజేసిన కేంద్రాలలో కొనుగోలు చేయొచ్చని ఆమె తెలిపారు.

ఘనంగా మాతృ బాషా దినోత్సవం



నవతెలంగాణ-బిజినేపల్లి
వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలు శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష విభాగ అధిపతి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మాతృభాషా దినోత్సవ వేడుకలలో ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి వారి వారి మాతృభాష చాలా ముఖ్యమైనదని ఆ మాతృభాషను రక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ మన మాతృభాష అయిన తెలుగును ఎప్పటికీ మరువకూడదని దేశంలో ప్రపంచంలో ఎన్ని భాషలు ఉన్నా ప్రతి ఒక్కరికి వారి మాతృభాషను మించిన భాష ఉండదని, మాతృభాషను ఎప్పటికీ మర్చిపోకుండా దాని పరిరక్షణకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో మాతృభాష ప్రాశిష్యాన్ని వివరించారు.



నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

- ప్రాణం ఖరీదు రూ.7 లక్షలు
- ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి
- వర్క్ ప్రోగ్రెస్ ప్రాంతంలో ఏర్పాటు చెయ్యని ప్రమాద హెచ్చరిక బోర్డులు

నవతెలంగాణ-ఉప్పునుంతల
కేఎల్ఐ అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఓ నిండు ప్రాణం బలైంది. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని తాడూర్-చెన్నారం మధ్య ఉన్న లింక్ రోడ్డుపై డి1 (డిస్ట్రిబ్యూటరీ కెనాల్) పనుల్లో భాగంగా అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా రోడ్డుపై పనులు నిర్వహిస్తున్న ప్రదేశంలో ఎలాంటి సూచిక బోర్డులు గాని రేడియం స్టిక్కర్లు గాని పెట్టకపోవడం వల్ల గురువారం రాత్రి కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట గ్రామానికి చెందిన సంబు వినోద్ గౌడ్(26) ఉప్పునుంతల మండలంలోని తాడూర్ తన బంధువుల వద్దకు వచ్చి అదేరోజు తాడూరు నుంచి చెన్నారం ప్రాంతంలో నిర్వహిస్తున్న కేఎల్ఐ కాల్వలో బైక్‌తో సహా కాల్వలో పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఉదయం అటుగా పొలాలకు వెళ్తున్న రైతులు చూసి ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించటంతో వారి బంధువులు అక్కడికి వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించి తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామానికి చెందిన సాంబు వినోద్ గౌడ్(26) తన బంధువులైన తాడూర్ గ్రామానికి ఈ నెల 20న వచ్చాడు. అదేరోజు రాత్రి ద్విచక్ర వాహనంపై తాడూరు-



చెన్నారం రోడ్డు మార్గంలో వెళ్తూ గుండెమోని లింగమయ్య వ్యవసాయ పొలం దగ్గర కేఎల్ఐ కాలువలో ద్విచక్ర వాహనం పైనుంచి కిందపడి తలకు బలమైన గాయం తలిగి అక్కడక్కడనే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. తండ్రి సంబు సుల్తాన్ గౌడ్ పిటిషన్ మేరకు కేసు నామోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



-ప్రాణం ఖరీదు రూ.7 లక్షలు..
అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటనలో భాగంగా కుటుంబ సభ్యులు, తాడూరు గ్రామస్తులు అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌ను ఎలాంటి సూచిక బోర్డులు జాగ్రత్తలు పాటించలేదని ప్రశ్నించడంతో జరిగిన నష్టానికి రూ.7లక్షలు ఒప్పందంతో చెల్లించి చేతులు దులుపుకున్నారు.

వర్క్‌కు ముందు రోజే సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు జాగ్రత్తలు వహించాలి. అవేవీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా పనులు మొదలెట్టి ఓ నిండు ప్రాణం బలి తీసుకున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వర్క్ ఎవరి పరిధిలోకి వస్తుందో తెలియని అయోమయంలో ఏఈలు..

కేఎల్ఐ అసిస్టెంట్ ఇంజనీర్లు మండలానికి చెందిన సందీప్ రెడ్డి, వర్క్ అసిస్టెంట్ ఇంజనీర్ పరమేశులు ఇద్దరు సంబంధిత వర్క్ ఎవరి పరిధిలోకి వస్తుందో తెలియని అయోమయంలో ఉన్నారు. సమాచారం కోసం వివరణ కోరగా ఒకరిపై ఒకరు తోసుకుంటున్నారు. ఈ విషయాన్ని చూస్తేనే అధికారుల పనితీరు ఎలా ఉందోనని అర్థమవు తుంది. సంబంధిత పై అధికారుల పర్యవేక్షణ లోపంతోనే క్షేత్రస్థాయిలో అధికారుల పట్టింపు లేకపోవడం వల్లనే కాంట్రాక్టర్ల నిర్లక్ష్య ధోరణి కారణంగా ఇలాంటి ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటు న్నారు. ఇలాంటి అధికారులపై జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టి వారిని విధుల నుంచి తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పెదదామనే లోపే ఈ ప్రమాదం జరిగింది..

రోడ్డు దగ్గర నిన్ననే కాల్వ పనులు తవ్వారు. బోర్డు పెడదాం అనే లోపే ఈ ప్రమాదం జరిగింది. కాంట్రాక్టర్లకు చెప్పి పని ప్రదేశాలలో సూచిక బోర్డులు ముందే ఏర్పాటు చేసి పనులు కొనసాగించేలా చర్యలు తీసుకుంటాం. నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశిస్తాం. ఈ ఘటన నిర్లక్ష్యం పట్ల విచారణ చేపడతాం.

- మాణిక్ ప్రభు, ఇరిగేషన్ డీఈ.

బహిరంగ సభకు తరలిన.. కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - ఊట్కూర్

నారాయణపేటలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం, బహిరంగ సభకు విచ్చేస్తున్న సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక వాహనాలు ముఖ్యమంత్రి సభకు బయలుదేరారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రత్యేక వాహనాలు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, డాక్టర్.రాఘవేంద్ర గౌడ్, నరసింహ రాజు గౌడ్ చందాపురం రవికుమార్ దశరథ్ మహేష్ రెడ్డి కొక్కు లింగం కొక్కు శంకర్ మైనార్టీ నాయకులు జలాల్ అజీమ్ పగిడిమరి అలీమ్. జాఫర్ తోపాటు ఉట్కూర్ తో పాటు వివిధ గ్రామాల స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు మరికల్ మండల కేంద్రం నుంచి నారాయణపేట వరకు జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యమోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని, కృషిని కొనియాడారు. అనంతరం 1500 వందల బైక్‌ర్యాలీతో బయలుదేరుతున్నామని అన్నారు. బైక్ ర్యాలీ కార్యక్రమంలో మరికల్ మండల పరిధి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు వినతమ్మ విజయకుమార్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, రామన్ గౌడ్, అంజిరెడ్డి, ట్రిషన్ రఘు, ఎల్ రాములు, చేను రాయుడు, ఆనంద్ కుమార్, రామలింగప్ప, ఎల్లయ్య గౌడ్, రఘుపతి రెడ్డి , కాటప్ప, ఆవుల భీమ రాజు, మరికల్ భూ సంరక్షణ కమిటీ సభ్యులు బసాయపల్లి మల్లేష్, రాజ మల్లప్ప, దండు లక్ష్మయ్య ప్రభాకర్, జయసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నరహరి, జనార్ధన్, శ్రీను, శ్రీరాములు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో బయలుదేరారు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

- మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి



నవతెలంగాణ - ఊట్కూర్

యువత క్రీడలో పాల్గొని రాష్ట్ర దేశ అంతర్జాతీయ స్థాయి ఎదగాలని ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యుపిఎల్-4 సీజన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు స్టీవెన్ రాజ్ కుమార్ తదితరులతో కలిసి ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాలో యువత రాణించి గ్రామం తల్లిదండ్రుల పేరు తీసుకుని రావాలని సూచించారు. క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా స్ఫూర్తి పొందాలని సూచించారు. బి కే ఆర్ సేవలు నియోజవర్గంలో ఎలలేనివి అని కొనియాడారు. దీనికి ముందు ఆయన టోర్నమెంట్ లో బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గోవిందప్ప కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, యువనాయకులు కొక్కు లింగం, బీ.ఎస్.పీ నాయకులు కొక్కు గౌతమ్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు స్టీవెన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

' కోటకొండ మండల ప్రసక్తే లేదు '

నవ తెలంగాణ - నారాయణపేట

కోటకొండ గ్రామ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. నారాయణపేటకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటింప చేస్తామని మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి కోటకొండ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులకు హామీ ఇచ్చారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు ప్రారంభోత్సవాలకు వచ్చారు. ఎంతో కాలంగా కోటకొండ గ్రామ ప్రజలు నాయకులు ఎదురుచూస్తున్న రోజు శుక్రవారం వచ్చిందని ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినను మండల మాట ఊసే లేదని, ఆ విషయాన్ని కోటకొండ గ్రామ నాయకులు జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిరాహార దీక్షలు చేపట్టారు. మూడవరోజు మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి నిరాహారదీక్షకు హాజరై మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఫిబ్రవరి నెలలో పేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకు వస్తున్నారని వచ్చిన రోజు కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటింప చేస్తామని హామీ ఇచ్చారు. దీక్షను విరమింప చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి పేటకు వచ్చి సభలో కోటకొండ మండల ప్రసక్తే తేలేదని సీపీఐ (ఎంఎల్) పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

రేపటి నుంచి .. ఉమా భోగలింగేశ్వర స్వామి బ్రహోత్సవాలు



తాడూర్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తాడూరు మండల కేంద్రంలో ఉమా భోగ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న ట్లు గురుస్వాములు జంగం శంకరయ్య స్వామి, శివుడు గురు స్వాములు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి 26 వరకు తాడూరు గ్రామంలో ఉమా భోగ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23న శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో తాడూరు గ్రామంలో వీరభద్రుడు సేవ శివపార్వతుల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా రెడ్ బుక్ డే ..



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో స్టడీ సర్కల్ కన్వీనర్ గోపాల్ అధ్యక్షతన రెడ్ బుక్ డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అఖిల భారత మహాసభ రాజకీయ సమీక్ష ముసాయిదా పుస్తకం స్టడీ సర్కిల్ లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రామ్, అంజిలయ్య గౌడ్, అంజనేయులు, జోషి, గోవింద్ రాజ్, శివకుమార్, దస్తప్ప, నరహరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం





నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం ఎక్స్ రోడ్ చౌరస్తాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రు.1.30 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నారా యణపేట మండలంలోని అప్పంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. నారాయణపేటలో నిర్మించిన మెడికల్ కాలేజీ ని ప్రారంభించారు. మారుమూల ప్రాంతంలో ఒక మెడికల్ కళాశాల, పారామెడికల్, నర్సింగ్ కాలేజీ ప్రారంభించడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. కాలేజీలో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు ఇక్కడి ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. గొప్ప డాక్టర్లు గా మీరంత రాణిస్తే రాష్ట్రానికి మంచి సేవలు అందించ గలుగుతారని ముఖ్యమంత్రి తెలిపారు. స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి ఈ ప్రాంతానికి ఎన్నో ఏళ్ళు ప్రజలకు సేవలు అందించిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి పేరు ఈ కళాశాలకు పేరు పెట్టడం సమచితంగా ఉంటుందని అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని అన్నారు. 12 నెలలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశాం : సంవత్సరానికి 5 లక్షల ఇండ్లు ఇస్తాం, రాబోయే రోజులలో భారతదేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నేర్పుతాం. నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట మండలం అప్పంపల్లి గ్రామ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభ ప్రజాపాలన ప్రగతి బాట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 12 నెలల్లో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై బీఆర్ఎస్, బీజేపీ ప్రతిపక్షాలతో చర్చకు సిద్ధమని రాష్ట్ర ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. ఎక్కడన్నా ఎప్పుడైనా సమయం తేదీ కేటాయిస్తే చర్చకు సిద్ధమని అన్నారు. జిల్లా పర్యటన సందర్భంగా రూ.1000 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఆడపడుచులకు ఆలంబన ఇవ్వాలని దేశం లో ఎక్కడలేని విధంగా మహిళా సమాఖ్యల ద్వారా పెట్రోల్ బంక్ నడిపించుకునే విధంగా పెట్రోల్ బంక్ ను ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. నాడు కాంగ్రెస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే, తర్వాత వచ్చిన ప్రభుత్వం పది సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల ప్రజలను విస్మరించి ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వలేదని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకొని నారాయణ పేట నుంచి భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో అవసరం అయినచో ఐదు వేలకు పెంచుతామని తెలిపారు. బూర్గుల రామకృష్ణారావు తొలి ముఖ్యమంత్రిగా పాలమూరు వాసి ముఖ్యమంత్రిగా పని చేస్తే, ఏడు దశాబ్దాల తర్వాత తిరిగి పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందని, ఈ అవకాశం రాష్ట్ర ప్రజలు ఇచ్చారని, రాష్ట్ర ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినిగం చేసుకోగలరని ముఖ్యంగా పాలమూరు ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. మక్తల్ కొడంగల్ నారాయణపేట ప్రాజెక్టు నిర్మాణానికి 2014లో కొట్లాడి మంజూరు చేస్తే గత ప్రభుత్వం ఎందుకు నిర్మాణం పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 12 సంవత్సరాల బిజెపి ప్రభుత్వం, పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ఒక్కొక్కరి ఖాతాలో రు.15 లక్షలు వేస్తామని మోడీ అన్నారని ఎవరికైనా వచ్చాయని ప్రశ్నించారు. నల్లధనాన్ని వెనక్కి రప్పిస్తానని ప్రగల్బాలు పలికిన మోడీ ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నాదని నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 1 ఆగస్టు, 2024 న సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల మేరకు 120 రోజులలో కుల గణన విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని దీనితో పాటు వర్గీకరణ పూర్తి చేసి అన్ని విధాలుగా వెనుకబడిన మాదిగ కులానికి 9.7% రిజర్వేషన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఆబ్కారి పర్యటక సంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 12 నెలలు దాటిందని ఈ 12 నెలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతకు ముందుగా పేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి సహచర ఎమ్మెల్యేలతో మంత్రులతో కలిసి ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 967 రూపాయల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డా.వాకిటి శ్రీహరి, జి.మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తిరస్కరించిన ప్రభుత్వంపై విమర్శలా..

- ప్రాజెక్టులు, సాగునీటిపై ప్రభుత్వానికి అవగాహన ఉంది
- విలేకరుల సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ - పెబ్బేరు

వనపర్తి ప్రజలు తిరస్కరించిన ఇంకా బుద్ధి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం మానుకోవాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ఉద్దేశించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ఘాటుగా విమర్శించారు. శుక్రవారం రాత్రి పెబ్బేరు వ్యవసాయం మార్కెట్ కార్యాలయంలో డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రస్తుత ప్రభుత్వానికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రాజెక్టులు సాగునీటి వినియోగంపై పూర్తి అవగాహన ఉందని , ఆయనను విమర్శించే స్థాయి మీకు లేదన్నారు. గత పది సంవత్సరాల పాలనలో ప్రాజెక్టుల పేరిట మీరు చేసిన దోపిడీపై విచారణ చేస్తున్నారని అన్నారు. ఎద్దుల బండి కింద ఉండే కుక్కపిల్ల బండిని తానే మోస్తున్నానని అనుకుంటుంది, అలాగే ఇంటి చెత్తు కింద ఉండే బల్లి ఇంటిని తానే మోస్తున్నానని అనుకునేలా ఉంది మీ తీరు అని విమర్శించారు. ప్రభుత్వంఏర్పడిన ఏడాది కాలంలోనే వనపర్తి నియోజకవర్గానికి దాదాపు రూ. 800 కోట్లు అభి వృద్ధి కోసం నిధులు తీసుకొచ్చానని, మార్చి నెల మొ దటి వారంలో ముఖ్యమంత్రి వనపర్తి పర్యటన లో అభి వృద్ధి కోసం వెయ్యి కోట్లు నిధులు మంజూరు కానున్నాయని, అప్పుడు వనపర్తి రాజీవ్ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.

మంత్రి తుమ్మల పర్యటనను విజయవంతం చేద్దాం ..

వనపర్తి జిల్లాలో శనివారం అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. అడిగిన వెంటనే వనపర్తి నియోజకవర్గం లో అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన అభివృద్ధి శంకుస్థాపనలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేయనున్నారు. వనపర్తి లోని అన్ని మండలాలతో పాటు పెబ్బేరు వ్యవసాయం మార్కెట్లో రూ.9 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని అన్నారు. రైతులు పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి పెబ్బేర్ మార్కెట్ చైర్మన్, లు శ్రీనివాస్ గౌడ్, గౌని ప్రమోదిని, సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మండలంలో జోరుగా.. గుట్కా వ్యాపారం

నవ తెలంగాణ - ఊట్కూర్

గుట్కా వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. మండలంలో విచ్చలవిడిగా గుట్కా వ్యాపారం జరుగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో గుట్కా నిషేధం అమల్లో ఉన్నట్లా.! లేనట్లా.! అనే సందేహంలో ప్రజలు ఉండిపోయారు. గుట్కా పై అధికారులు ఉక్కు పాదం మోపాల్సి ఉన్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండలంలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గుట్కా అమ్మకాలపై పోలీసులు దాడులు చేసి చర్యలు తీసుకోవాల్సి ఉన్న ఈ విషయంలో నామమాత్రంగానే వివరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో ప్రతి గ్రామంలో ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా గుట్కాలు అమ్మకాలు కొనసాగుతున్న విషయం చర్చలో ఉంది. మండలంలో ఎవరు పట్టించుకోకపోవడంతో గుట్కా దందా విచ్చలవిడిగా పాన్ డబ్బా జనరల్ స్టోర్ కిరాణం షాపులో అమ్మకాలు కొనసాగిస్తున్నారని



విమర్శలు లేకపోలేదు. రోజుకు వేలాది రూపాయల గుట్కా అమ్మకాల వ్యాపారం కొనసాగుతుందని, దీనిబట్టి చూస్తే వ్యాపారం ఏ మేరకు సాగుతుందో అర్థం చేసుకోవచ్చని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరూ అడగకపోతే విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు నిర్వహించవచ్చా ? ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవచ్చా.? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు గతంలో గుట్కాలు అమ్మే వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేసేవారు ప్రస్తుతం అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.



అధిక ధరలకు అమ్మకాలు..

గుట్కా దందాతో వ్యాపారస్తులు వేలలో గడిస్తున్నారు. గుట్కాలు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుట్కా ప్రియులు గుసగుస లాడుకుంటున్నారు. విమల్ రూ.20 కు మూడు నుంచి నాలుగు ప్యాకెట్లు ఇస్తున్నట్లు బాబా నవరతన్ ఒక ప్యాకె ట్ రూ.15లు, సాగర్ రూ.10 కు నాలుగు ప్యాకెట్లు ఆర్ఎండి రూ.30 ఒక ప్యాకెట్ వ్యాపారులు అమ్మ కాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. హోల్ ఎల్ లో గుట్కా ప్యాకెట్లను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి అలాగే గుట్కా దందా పై ఉక్కుపాదం మోపి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన అవసరం సంబంధిత అధికారులపై ఎంతైనా ఉంది.

అరేబియన్ హోటల్లో అగ్ని ప్రమాదం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో ఉన్న అరేబియన్ మల్టీ కజిన్ రెస్టారెంట్లు శుక్రవారం సాయంత్రం వేళ అగ్ని ప్రమాదం జరిగింది. ఇది గమనించిన హెూటల్ యజమాన్యం అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చిన వెంటనే హుటాహుటిన అక్కడికి చేరుకున్న వారు రెండవ అంతస్తుల ఉన్న ఆరుగురు సిబ్బందిని బయటికి తెచ్చినట్లు సమాచారం. మంటలు అదుపు చేసినట్లు అగ్ని ప్రమాదానికి గల కారణాలను విచారణ చేస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

అడిగిన వెంటనే విద్యుత్ సమస్య తీర్చిన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డికి కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గత కొంత కాలంగా విద్యుత్ సమస్య ఉండడంతో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన 100 కె.వి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారు. శుక్రవారం విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. అడిగిన వెంటనే విద్యుత్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యేకు బీసీ కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దానం బాలరాజు, షేక్ ముబారక్, ఎండీ.షేరు సేవాగ్, సందీప్, ఈలు తదితరులు ఉ న్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి..

- అర్చకులు దత్తాత్రేయ శర్మ

నవతెలంగాణ - ఊరుకొండ

నేటి సమాజంలో కనుమరుగవుతున్న కళలను, కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని ఊరుకొండ పేటలో శివరాత్రి సందర్భంగా ప్రదర్శిస్తున్నమల్లికార్జున స్వామి నాటక ప్రదర్శనకు చిరువెళ్లి దత్తాత్రేయ శర్మ రూ.15వేల ఆర్థిక సాయం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సినిమాలు, టీవీలు, సెల్ ఫోన్ల మోజులో పడి.. గ్రామీణ ప్రాం తాల్లో నిర్వహిస్తున్న ఆటాపాటలు, బతుకమ్మలు, కోలా టాలు, వీధి నాటకాలు, గ్రామ దేవతల నాటకాలు కనుమరుగైపోతున్నాయని కళలు, కళాకారులు కను మరుగు కాకుండా ప్రతి ఒక్కరు తమవంతుగా ప్రోత్సహించాలని కోరారు. దత్తాత్రేయ శర్మకు మల్లికార్జునస్వామి నాటక బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | ఫిబ్రవరి 22, 2025 | www.navatelangana.com

కృష్ణానది నుంచి ఏపీ జల దోపిడీ

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కృష్ణానది జలాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణకు ఎలా అన్యాయం చేస్తున్నా.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కృష్ణ నీటిని ఎలా దోపిడీ చేస్తున్నా.. శ్రీశైలం మొత్తం ఎండగడుతున్నా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించు కోక పోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా నదిలో మన వాటా నీటికంటే ఎక్కువ నీరు ఎత్తిపోసి పాలమూరు భూములను తడిపి పచ్చగా చేసిన గొప్ప దార్శనికుడు కేసీఆర్ అన్నారు. ప్రతిరోజు పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, నాగార్జునసాగర్ నుంచి జలదోపిడీ జరుగుతుంటే రేవంత్ రెడ్డి చూస్తూ ఆంధ్రప్రదేశ్ దోపిడీకి సహకరిస్తున్నాడని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కృష్ణా నదీ జలాలను పక్కరాష్ట్రం అక్రమంగా దోచుకెళుతుంటే చూస్తూ ఏమిచేయలేని పరిస్థితి ఏర్పడిందని అ న్నారు. పాలమూరు నల్లమల బిడ్డను అని చెప్పే రేవంత్ రెడ్డి అదే నల్లమల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా నీటిని తరలిస్తుంటే పాల మూరు ఎండిపోతుందన్నారు. కాంగ్రెస్ , బీజేపీ ఎంపీలు తెలంగాణకు జరుగు తున్న అన్యాయం పట్ల కేంద్ర జలశక్తి మంత్రి దగ్గర ధర్నా చేయాలన్నారు.

విద్యాభివృద్ధికి కృషి : డీఈఓ



నవతెలంగాణ - గట్టు

విద్యాభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘనీ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని గట్టు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మీ ఇన్‌స్పైర్ కో ఆర్డినేటర్ ఇనాయిష్ అన్నపూర్ణ ట్రస్ట్ కో ఆర్డినేటర్ అరుణ సహాయంతో విద్యార్థులకు ఉదయం పూట రాగి చిక్కి పంపిణీకి ముఖ్యఅతిథిగా డీఈఓ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యకు సంబంధించి ఏమన్నా సమస్యలు వస్తే ఇక్కడి నుంచే అందజేస్తామని తెలిపారు. గట్టు విద్యలో చాలా వెనుకబడి ఉందని, విద్యాభివృద్ధికి తనువంత కృషి చేస్తానని అన్నారు. వచ్చే నెలలో 10వ తరగతి పరీక్షలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ శ్రద్ధతో చదివి మంచి మార్కులు తీసుకురావాలన్నారు. అంతే కకుండా మంచిగా మార్కులు వస్తే విద్యార్థికి పాఠశాలకు ఉపాధ్యాయులకు గ్రామానికి ఒక మంచి పేరు ఉంటుందని తెలిపారు. పాఠశాల ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోని గట్టు మండల విద్యాధికారి నల్లా రెడ్డి , ఎంపీడీవో చెన్నయ్య , పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యకళ ,తప్పెట్లమోర్సు హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు నరసింహులు గౌడ్, రమేష్, కృష్ణ మూర్తి, వెంకటేష్, సుజాత, పరశురాం, వీరేష్, రాముడు, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వీడ్కోలు



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు రెండో సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కళాశాల ప్రిన్సిపాల్ హృదయ రాజు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల గద్వాల ప్రిన్సిపాల్ కృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాల ప్రిన్సిపాల్ వీరన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి హృదయరాజ్ మాట్లాడుతూ రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు బాగా చదివి పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు . అంతేకాకుండా ఇంటర్మీడియట్ తర్వాత చదవబోయే వివిధ కోర్సులు, వాటి ద్వారా లభించే ఉద్యోగ అవకాశాలు, విద్యార్థుల భవిష్యత్తుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు కే ఎస్ డీ రాజు, రాజగోపాల్, రాఘవేంద్ర, రంగస్వామి, భరత్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి శేఖర్ ఆంజనేయులు మహేష్,సుప్రజ,శ్రీజ అధ్యాపకతర సిబ్బంది మన్నెమ్మ, గోపాల్, రమేష్, మోహన్, నర్సింహులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదు తరగతులకు శుక్రవారం ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా కథలు చెప్పడం, చదవడం, రాయడం, స్పెల్లింగ్, డ్రాయింగ్, డ్రామా, నాటకం, క్విజ్, తదితరాంశాలలో విద్యార్థులు తమ ప్రతిభ పాటవాళ్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తే విద్యార్థులు చాలా అద్భుతంగా తయారవుతారని అన్నారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ధరూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాప రెడ్డి , మర్లబీడు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ్ ,శివ , రిసోర్స్ పర్సన్స్ చిరం జీవి నాయుడు, ప్రకాష్, రాజేష్, అస్లాం, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ- ధరూర్

కే టీ దొడ్డి మండల కేంద్రానికి బదిలీపై వచ్చినూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ హరికృష్ణను ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్,ఎం ఆర్ పీ ఎస్ మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జంబయ్య, సీనియర్ నాయకులు మసీదుతాయప్ప, నక్కలి నర్సింహులు, తప్పమాల్ల మాశప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - ధరూర్




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవంను నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు ఉపాధ్యా యు లుగా వ్యవహరించి తోటి విద్యా ర్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా శివలీల, జాయింట్ కలెక్టర్ భావ్యశ్రీ, జెడ్పీ సీఈఓ నవిత, ఎంఈఓగా విమోచన్, ప్రధాన ఉపాధ్యాయులుగా సుహాన సిద్ర వ్యవహరించారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు,రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 14 పరీక్షా కేంద్రాల్లో 8,341 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెం ట్లు 4,057, సెకండ్ ఇయర్ 4,284 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచిం చారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్ తీసుకు రావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులతో మెడికల్ ఆఫీసర్, ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికా రులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు



తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, డీఎస్పీ మొగలయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిద్దప్ప,విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు,ఆర్టీసీ అధికారి శ్రీనివాస రెడ్డి, విద్యా శాఖ శ్రీనివాస, పోస్టల్ అధికారి అయూబ్ ఖతీబ్, తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రస్తుత రబీ సీజన్,రానున్న వేసవిలో జిల్లాలో నాణ్యమైన, నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జూరాల జనరేషన్ ప్లాంట్,220/132 కేవీ జూరాల సబ్ స్టేషన్,132/33 కేవీ ,33/11 కేవీ గద్వాల్ సబ్ స్టేషన్, మానిటరింగ్ సెల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యుత్ సరఫరా ఎక్కడి నుంచి వస్తుంది.. ఎంత మేరకు సరఫరా అవుతోంది.. సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఏ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారు.. ఎంత మంది సిబ్బంది విధుల్లో ఉంటారనే అంశాలను విద్యుత్ శాఖ ఇంజినీర్‌ను అడిగి తెలుసు కున్నారు. తదనంతరం విద్యుత్ సరఫరా, నిర్వహణ, డిమాండ్-సరఫరా అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రస్తుత రబీ సీజన్, రానున్న వేసవిలో వ్యవసాయం, గృహాలు,ఆసుపత్రులు, పరిశ్రమలకు



నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ అందించడంలో ఏమైనా సమస్యలు ఎదురైతే, సంబంధిత అధికారులు తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ తిరుపతి రావు, అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్లు రమేష్ బాబు, గోవిందు, నవీన్ బాబు, ట్రాన్స్ కో జెన్కో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పదవ తరగతి చదువు మధ్యలో మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలకు చేర్పించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో పోష్ యాక్ట్ 2013 పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు , జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిల్లల హక్కుల పరిరక్షణ కోసం అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని, ప్రభు త్వం అందించే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఓపరేషన్ స్మైల్' విజయవంతంగా కొనసాగుతున్నదని, దీని అమలును మరింత మెరుగుపరిచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాల కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థుల తరగతి హాజరు తప్పనిసరి అని, ఈ చివరి నెలలో గైర్హాజరు కాకుండా చూడాలని, విద్యార్థులు చదువును మధ్యలో నిలిపివేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించి, పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేలా డీసీపీఓ



ఫీల్డ్ విజిట్ నిర్వహించి తరగతి హాజరు పెంచాలని సూచించారు.ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా సమావేశమై, పదవ తరగతి పరీక్షల ప్రాముఖ్యత,విద్య విలువను వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.18 సంవత్సరాలు లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమని, అలా చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కారం చట్టం - 2013 అనేది ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం తీసుకురాబడిన చట్టమని వివరించారు. ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేయాలని, లేకపోతే ?50,000 జరిమానా విధించబడుతుందని తెలిపారు.అనువల్ రిపోర్ట్ సమర్పణ,ఉద్యోగస్తులకు తగిన శిక్షణ అందించడం,లైంగిక వేధింపుల వ్యతిరేక విధానాన్ని రూపొందించడం వంటి చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, డీఎస్పీ మొగలయ్య, డీ డబ్ల్యూ ఓ అధికారి సునంద, డీఎంహెచ్ఓ సిద్ధప్ప, ఆర్ డీ ఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో

నవతెలంగాణ - మహమ్మదాబాద్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ముషాహిద్ బేగం సూచించారు. శుక్రవారం మండల పరిధిలో నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కూరగాయల స్టోర్ రూంను, భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రోజు వారీగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రిన్సిపాల్‌కు తెలిపారు. ఆమె వెంట ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంఈఓ రాజు నాయక్, ప్రిన్సిపాల్ రమ తదితరులు ఉన్నారు.



ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

వనపర్తి రూరల్ : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఫిబ్రవరి 3 నుంచి 21 వరకు పరీక్షలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రశాం తంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం మూడు స్పెల్‌లలో జనరల్ కోర్సు లకు 32సెంటర్లు, ఒకేషనల్ కోర్సులకు తొమ్మిది సెంటర్లలో పరీక్షలు నిర్వహించామని, మొదటి స్పెల్‌లో 95.18శాతం, రెండవ స్పెల్‌లో 96.56 శాతం, మూడవ స్పెల్‌లో 96.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని, ఈ మూడు స్పెల్‌లలో ఆబ్‌సెంట్ అయిన విద్యార్థులకు బోర్డ్ ఆఫ్ ఇంట ర్మీడియట్ సెక్రటరీ కృష్ణ మరోసారి పరీక్ష రాయ డానికి అవకాశం కల్పించగా ఈ నాలుగవ స్పెల్‌లో జిల్లాలోని అన్ని కాలేజీలకు కలిపి ప్రభుత్వ జూని యర్ కళాశాల వనపర్తిలో పరీక్షల నిర్వహించగా జనరల్ విద్యార్థులు 36మంది, ఒకేషనల్ విద్యార్థులు 114 మంది మొత్తం 150 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులకు హాజరయ్యారని తెలిపారు.



నేడు మల్దకల్‌లో కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో శనివారం గద్వాలకు చెందిన శుభకర ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరిగే కంటి వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం. లావణ్య ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- మండల ప్రత్యేక అధికారి సంగీతలక్ష్మి



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్దకల్ మండల ప్రత్యేక అధికారి సంగీత లక్ష్మి , మండల అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఇందులో భాగంగా పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఏవిధంగా పరీక్షలకు సిద్ధమవుతున్నారో అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భయం లేకుండా అన్ని పరీక్షలను మంచిగా రాయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి జీ. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో.. విద్యకు 15శాతం నిధులు కేటాయించాలి'



నవతెలంగాణ - గట్టు

తెలంగాణ రాష్ట్రం వచ్చే అసెంబ్లీ సమావేశాలల్లో బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులు కేటాయించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక సీ ఆర్‌పీఎఫ్ మండల కన్వీనర్ కోరారు. శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణ వేదిక సీఆర్‌పీఎఫ్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా సీ ఆర్ పీ ఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి లేటర్ పంపడం పంపడం జరిగిందని అన్నారు. కేటాయించకుంటే ధర్నాలో రాస్తారోకో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పార్థీవదేహానికి నివాళి



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ధరూర్ బుడ్డ చంద్రశేఖర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆ యన ఇంటికి చేరుకొని ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, జములమ్మ , ఆలయ డైరెక్టర్ రాధమ్మ, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్, నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.